## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**నిజామాబాద్ కామారెడ్డి**

ఆదివారం, ఏప్రిల్ 19, 2026 పేజీలు: 6


పోడు భూములు, ఇతర రైతు సమస్యల పై

# అధికారులతో సమీక్షా

## – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 18. (ప్రజాజ్యోతి) చైర్మన్ శ్రీ కోదండరెడ్డి ఆధ్వర్యంలో 17-04-2026 న హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ సమావేశంలో అన్ని కమిషన్ సభ్యులు, గిరిజన రైతు నాయకులు, జిల్లా అధికారులు (ఆర్డీఓ ఎల్లారెడ్డి, ఎఫ్‌డీఓ కామారెడ్డి, ఎస్ఈ ఎన్‌పీడీసీఎల్, డీటిడీఓ) పాల్గొన్నారు.

‘పరిషత్’ ఎన్నికలకు

# కసరత్తు



ఆర్మూర్ మున్సిపల్ లో...


# రచ్చ రచ్చ

- బిజెపి వర్సెస్ కాంగ్రెస్ నేతల బాహాబాహీ
- ఎమ్మెల్యే పైడి సాక్షిగా తోపులాట
- అబాసు పాలవుతున్న మున్సిపల్ ప్రతిష్ట
- మున్సిపల్ లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణం




ఆర్మూర్ : ప్రజా జ్యోతి: ఏప్రిల్ 18 : ఆదిలోనే హంస పాదు అన్న చందంగా తయారైంది ఆర్మూర్ మున్సిపల్ పరిస్థితి. పాలకవర్గం కొలువుతీరి కొన్ని నెలలైనా గడవకముందే అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బిజెపి నేతలు బాహబాహికి దిగి తోసుకొన్నారు. ప్రజా పాలన మీద దృష్టి పెట్టి పట్టణ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు ఇలా ప్రవర్తించడం చర్చనీయాంశంగా మారింది. మరిన్ని వివరాల్లోకి వెళితే..

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఎదుటే వాగ్వావాదం, తోపులాట చోటుచేసుకుంది. మున్సిపల్ కార్యాలయానికి అభివృద్ధి పనుల నిమిత్తం చైర్మన్ క్యాబిన్ లోకి వచ్చిన



# 'పరిషత్' ఎన్నికలకు కసరత్తు

పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ముగిసిపోగా 'పరిషత్' ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్న క్రమంలో ఎన్నికల కమిషన్ అకస్మాత్తుగా ఓటర్ జాబితాలపై దృష్టి సారించడంతో జిల్లాలో మరోసారి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై ఆశావహులకు ఆశలు మొదలయ్యాయి. పల్లెల్లో మరోసారి జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలకు సన్నాహాలు మొదలైనట్లు భావిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ దిశగానే ఎన్నికల కమిషన్ ఓటర్ జాబి తాల పరిశీలన, సరిచేయడం, మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. 2024 జులై 3న ఎంపీటీసీ, జులై 4న జడ్పీటీసీ సభ్యు ల పదవీకాలం ముగిసింది. దాదాపు రెండేళ్ళ దగ్గర పడుతున్న క్రమంలో పంచాయతీ ఎన్నికలతో పాటే పరిషత్ ఎన్నికలు కూడా నిర్వహిస్తారని భావించారు. పంచాయతీ ఎన్నికల తర్వాత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడంతో గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ పడదానికి సిద్ధమైన ఆశావహులకు నిరాశ ఎదురైంది. ఈ పరిస్థితుల్లో తాజాగా ఓటర్ జాబితాలపై ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టడంతో పల్లెల్లో మళ్లీ ఆశావహుల సందడి మొదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అందిన అదనపు ఓటర్ల జాబితాను మండలాల వారీగా విభజించి, గ్రామపం చాయతీ వార్డులకు మ్యాపింగ్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఓటర్లు గ్రామంలోని వార్డు పరిధిలోని పోలింగ్ స్టేషన్‌కు అనుసంధానం చేయాలని పేర్కొంది. ఇందుకోసం టెల్ -పోల్ సాఫ్ట్ వేర్ ద్వారా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది మ్యాపింగ్ చేసి న తర్వాత జిల్లా స్థాయి అధికారులు ధ్రువీకరించి పోలీస్‌స్టేషన్లకు లింక్ చేయాలని ఆదేశాల ఇచ్చింది. ఓటర్ జాబితా సరిచేయడం, పోలీస్ స్టేషన్, వార్డుల మ్యాపింగ్ ప్రక్రియను ఏప్రిల్ 23వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో త్వర లోనే పరిషత్ ఎన్నికలు జరుగుతాయనే చర్చ మొదలైంది

ఆశావహుల సందడి

ప్రభుత్వం గతంలో జడ్పీటీసీల, ఎంపీపీలు, స్థానాలు ఖరారు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు నిలిపివేయడంతో ఎన్నికల ప్రక్రియ వాయిదా పడింది. కోర్టు ఉత్తర్వుల మేరకే రిజర్వేషన్లు కల్పిస్తూ పంచాయతీ, మున్సిపాలిటీల ఎన్నికలు నిర్వహించి నట్లే పరిషత్ ఎన్నికలు కూడా నిర్వహించనున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు అధిక స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించ నున్నది. ఆశావహులు ప్రజలతో మమేకం కావడానికి పల్లెల్లో పలకరింపులు మొదలు పెట్టారు. పెద్దల వద్దకు వెళ్లి మద్దతు కూడగట్టుకుం టున్నారు. కుల సంఘాలు. యువజన సంఘాలు. మహిళా సంఘాలతో సమాలోచనలు చేస్తున్నారు. జడ్పీటీసీల ఆశావహులు ఊరూరా తిరుగుతూ యో గక్షేమాలను పలకరిస్తూ ఆర్థిక సహాయం అం దించడానికి ముందుకు వస్తున్నారు.

రిజర్వేషన్లపై ఆసక్తి

జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ చైర్మన్‌ల రిజర్వేషన్లపై మళ్లీ ఆసక్తి మొదలైంది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు బీసీ రిజర్వేషన్లు మళ్లీ పాత పద్ధతిలోనే రానున్నాయి. 50 శాతంలోపు రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉండే విధంగా నిర్ణయం తీసుకోనున్నారు. మిగిలిన జనరల్‌కు కేటాయించిన ఎస్సీ, ఎస్టీ, బీసీలే అధికంగా పోటీ చేసే అవకాశం ఉంది. పార్టీలు కూడా బీసీలకు ఎక్కువ శాతం సీట్లు కేటాయించే విధంగా ప్రకటనలు చేస్తున్నాయి.

## ఆర్మూర్ మున్సిపల్ లో...

# రచ్చ రచ్చ

ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, అక్కడే మున్సిపల్ చైర్మన్ లహరితోపాటు వైస్ చైర్మెన్ మరికొంత మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఎమ్మెల్యే తో పాటుగా వచ్చిన బీజేపీ నాయకులు అభివృద్ధి పనుల గురించి చైర్మెన్ ను ప్రశ్నించగా, కాంగ్రెస్ నాయకులు కల్పించుకొని మీ ఎమ్మెల్యే ఉన్నాడు కదా.. అడగండి.. అనగానే ఒక్కసారిగా ఆయన ఎదురుగానే కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాటా మాటా పెరిగి వాగ్వాదానికి దిగారు.దీంతో మున్సిపాలిటీలో ఉద్రిక్తత వాతవరణం నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకొని అందరిని బయటకు పంపించివేశారు. దింతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు శాంతించారు.. ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ లో రోడ్లు అసంపూర్తిగా మిగిలిపోయాయని వాటిని కాంట్రాక్టర్లు తొందరగా పనులు చేపట్టినట్లు తెలిపారు. ,ఎండాకాలం కాబట్టి నీటి కొరత లేకుండా చూడాలని తెలిపమని అన్నారు.. ఇల్లు కట్టుకునేవారు అధికారులుకు సరైన పత్రాలు సమర్పిస్తే ఎవ్వరికీ చెప్పాల్సిన అవసరం లేదని పర్మిషన్ ఇవ్వాలని సూచించారు. మొత్తానికి మున్సిపల్ లో జరిగిన ఈ నేతల గొడవ మున్సిపల్ ప్రతిష్టను దిగజారుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అంగన్ వాడీ సరుకులు ఇంటికే

### చెర్లబూత్కూర్ అంగన్‌వాడీ కేంద్రలో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్

ఎండలు మండుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు బయటకువచ్చేందుకు జంకుతున్నారు. వేసవి కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల హాజరు శాతం తగ్గింది. గర్భిణిలు, బాలింతలు తప్ప అంగన్‌వాడీ కేంద్రాలకు ఎవ్వరూ రావడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లబ్ధిదారులకు అంగన్ వాడీ సరుకులను ఇంటికే పంపించాలని నిర్ణయించింది. మే 1 నుంచి 31వ తేది వరకు ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. జూన్ 1 నుంచి యథావిధిగా కేంద్రాలను ప్రారంభించనున్నారు. . అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు ప్రతీ రోజు ఉడకబెట్టిన గుడ్లు, బాలామృతం, పాలు, మురుకులు, అన్నం పప్పుతో కూడిన పోషకాహారం అందిస్తారు. ప్రస్తుతం ఎండలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ప్రతి మండలంలో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో మే ఒకటి నుంచి అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ఇవ్వగా, పోషకాహార లోపం ఉండకూడదనే ఉద్దేశంతో ఇంటికే సరుకులు అందించనున్నారు. 3 నుంచి 5 ఏళ్ల పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు 30 గుడ్లు, ఏడు నెలల నుంచి మూడేళ్ల వారికి 16 గుడ్లు, ఆరు లీటర్ల పాలు, మంచి నూనె, కందిపప్పు, బియ్యం, ఇతర సరుకులను అందజేయనున్నారు.




పోడు భూములు, ఇతర రైతు సమస్యల పై

# అధికారులతో సమీక్షా

ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమీక్షించారు.



ఈ సందర్భంగా పోడు రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు
ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భూ రికార్డుల లోపాలు, సర్వే సమస్యలు, సరిహద్దు వివాదాల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులకు సౌకర్యాలు మెరుగుపరచడం, అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా చూడడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓలు ఎన్ వి గిరి, ప్రభాకర్, డిటిడబ్ల్యూఓ, డిఆర్డిఏ, ఫారెస్ట్, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయం, తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి బ్లాక్ డే ...

మహిళా లోకానికి ఏప్రిల్ 17 బ్లాక్‌డే నాయకులు అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్, ఇండియా కూటమి అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బీజేపీ శ్రేణులు తెలంగాణ చౌక్‌లో శనివారం నిరసన తెలిపారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఈ సందర్భంగానినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్లమెంటులో కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళా బిల్లును వ్యతిరేకించిన విధానంపై మండిపడ్డారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తామంటే హర్షించాల్సిన ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి బిల్లును అడ్డుకొని వీగిపోయేలా చేయడం సరికాదన్నారు. మహిళలపై కాంగ్రెస్, ఇండియా కూటమికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఈ బిల్లు అంశంతో తేటతెల్లమైందన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళా లోకానికి తీవ్ర అన్యాయం చేశాయన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించి కాంగ్రెస్, ఇండియా కూటమి చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని విమర్శించారు. మహిళలను చట్టసభల్లోకి రాకుండా అడ్డుకోవడం కాంగ్రెస్‌కే చెల్లిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయని మండిపడ్డారు.



# మృత్యువు అంచున ఉన్నవారి ప్రాణాలను కాపాడిన 'ఖాకీ హీరోలు'

- విధిలో మెరిసిన కామారెడ్డి పోలీసులు
- ఉరి నుంచి ప్రాణం... ట్యాంక్‌పై నుంచి రక్షణ... ఖాకీ సాహస గాథలు
- విధి నిర్వహణలో శభాష్ అనిపించుకున్న పోలీస్ సిబ్బంది
-అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,











**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 18. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రదర్శించిన అప్రమత్తత, సాహసం, మానవతా దృక్పథాన్ని గుర్తించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,వారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటనల్లో పోలీసులు చూపిన సమయస్ఫూర్తి బాధితులను కాపాడటంతో పాటు, నేరాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించారు.

1. ఉరి వేసుకుని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తిని కాపాడిన బాన్సువాడ పోలీసులు

బాన్సువాడ పట్టణంలో ఆస్తి తగాదాల కారణంగా మనస్తాపంతో ఉరివేసుకున్న రంగరి వెంకటి అనే వ్యక్తిని బ్లూ కోల్ట్స్ సిబ్బంది పిసి డి. నవీన్, హోంగార్డ్ రాములు 'డయల్ 100' ద్వారా సమాచారం అందగానే వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని, గడియ పెట్టిన తలుపులు పగలగొట్టి కొన ఊపిరితో ఉన్న బాధితుడిని కాపాడి పునర్జన్మనిచ్చారు.

2. వాటర్ ట్యాంక్‌పై ఆత్మహత్యాయత్నం, కాపాడిన రాజంపేట పోలీస్ సిబ్బంది

రాజంపేట మండలం బసవన్నపల్లి గ్రామంలో ఒక వ్యక్తి వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించగా, పెట్రోలింగ్ సిబ్బంది కానిస్టేబుల్ జె. శ్రీనివాస్, హోంగార్డ్ రాజిరెడ్డి సాహసోపేతంగా ఒ చాకచక్యంగా వ్యవహరించి ట్యాంక్‌పైకి ఎక్కి అతడిని క్షేమంగా కిందకు దించారు.

3. అర్ధరాత్రి చెరువు వద్ద ఆత్మహత్యాయత్నం భగ్నం చేసిన సదాశివనగర్ పోలీసులు

సదాశివనగర్ మండలం టెక్రియాల్ చెరువు వద్ద అర్ధరాత్రి సమయంలో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని బ్లూ కోల్ట్స్ సిబ్బంది పి.సి. వినయ్ రెడ్డి, హోంగార్డ్ మురళి, ఏఆర్‌హెచ్‌సీ శ్రీనివాస్ సమయస్ఫూర్తితో స్పందించి కాపాడారు. బాధితుడితో సున్నితంగా మాట్లాడి ప్రాణాపాయం నుండి బయటపడేలా చేశారు.

4. అక్రమ రేషన్ బియ్యం రవాణాపై రామారెడ్డి పోలీసుల మెరుపు దాడి

రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టి సుమారు 8 క్వింటాళ్ల బియ్యాన్ని చాకచక్యంగా వ్యవహరించి కానిస్టేబుల్ చందర్, హోంగార్డ్ కైలాష్ పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.

5. గస్తీలో అప్రమత్తత -- దొంగను పట్టుకున్న కామారెడ్డి పట్టణ పోలీసులు

కామారెడ్డి పట్టణంలో బీట్ డ్యూటీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాబయ్య, హోంగార్డ్ లింబాద్రి అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడు గత నేర చరిత్ర కలిగి ఉన్నాడు. తద్వారా జరగబోయే నేరాలను అడ్డుకున్నారు. వారి నిబద్ధతను గుర్తించిన ఎస్పీ నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ

"మానవ ప్రాణం అత్యంత విలువైనది. క్షణికావేశంలో తీసుకునే తప్పుడు నిర్ణయాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తాయి. సమస్య ఏదైనా సరే, ఆత్మహత్య దానికి పరిష్కారం కాదు. ఒత్తిడిలో ఉన్నవారు పోలీసుల సహాయం తీసుకోవాలి. 'డయల్ 100' సేవలను వినియోగించుకోవడం ద్వారా పోలీసుల సేవలను అతి త్వరగా పొదవచ్చు" అని సూచించారు.

విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేసిన సిబ్బంది నిజమైన 'ఖాకీ హీరోలు' అని కొనియాడిన ఎస్పీ, నేర నియంత్రణతో పాటు ప్రాణరక్షణలో చూపిన మానవతా దృక్పథమే పోలీసు శాఖకు గౌరవాన్ని మరింత పెంచుతుంది. అలాగే, బాధ్యతాయుతంగా పనిచేసే ప్రతి పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రశంసనీయంగా ఉంటుందని , ప్రజల భద్రత కోసం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# గాంధారిలో జీవీకే-ఈఎంఆర్ఐ అధికారుల ఆకస్మిక తనిఖీ



**గాంధారి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)**

ప్రస్తుతం తీవ్ర ఎండల నేపథ్యంలో వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రమాదాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జీవీకే–ఈఎంఆర్ఐ అధికారులు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో గాంధారి మండలంలో 108, 102 అంబులెన్స్ సేవలపై ప్రత్యేక అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.జీవీకే సంస్థలో స్పెషల్ ఇంచార్జ్‌గా ఉన్న గజేందర్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధర్, కామారెడ్డి జిల్లా ఈఎంఈ తిరుపతి పాల్గొని అంబులెన్స్‌లో ఉన్న పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర సేవల నాణ్యతను, సిబ్బంది పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ వడదెబ్బ తగిలిన రోగులకు తక్షణ చికిత్స ఎలా అందించాలన్న దానిపై సిబ్బందికి వివరించారు. అలాగే వడదెబ్బను గుర్తించేందుకు ఉపయోగించే ప్రత్యేక పరికరాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈఎంఎటి కమలాకర్, 108 పైలెట్ నరేష్, 102 పైలెట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు చేపట్టిన ఈ చర్యలతో ప్రజలకు అత్యవసర సేవలు మరింత మెరుగ్గా అందనున్నాయని తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి మోటార్ రివైండింగ్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆర్థిక సహాయం



**బాన్సువాడ ఆర్‌పి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**

బీర్కూరు మండల కేంద్రానికి చెందిన షేక్ ఆసిఫ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ మోటార్ రివైండింగ్ ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. యూనియన్ నాయకత్వం ఆధ్వర్యంలో ఆసిఫ్‌కు రూ.12,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు షేక్ ముఖ్యం, రాష్ట్ర సమన్వయకర్త షబ్బీర్, మండల అధ్యక్షుడు మైముద్, ఉపాధ్యక్షులు జి. గంగాధర్, షేక్ రబ్బానీతో పాటు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలని భావించి ఈ సహాయం అందించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి తోడుగా నిలిచిన యూనియన్ సభ్యులను అభినందించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు.

## వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

-గ్రామంలోని ఐదు మినీ వాటర్ ట్యాంకులకు ముగ్గు
-నూతన నిర్మాణ పనులను చేపట్టిన సర్పంచ్ ఉప సర్పంచ్



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):**

వేసవి కాలంలో తాగునీటి కొరత లేకుండా ప్రజలకు శుభ్రమైన నీరు అందించాలనే ఉద్దేశంతో కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఐదు నీటి ట్యాంకులను శుభ్రపరిచి, వాటిలో ముగ్గు పోయడం ద్వారా నీటి నాణ్యతను మెరుగుపర్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో నీటి కాలుష్యం వల్ల వ్యాధులు రాకుండా ఉండేందుకు ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన, వార్డు సభ్యులు మల్లీ మనవ, షేక్ అజిత్, లోకోటి మోహన్‌రావు, దుబ్బాక సంతోష్, కనికంటి లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మాధని నవీన్, చిట్కురి ప్రణీత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గామ ప్రజలు ఈ చర్యలను స్వాగతిస్తూ, వేసవిలో నీటి సమస్యలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రాజంపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

రాజంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పి.ఐ.సి చైర్మన్ సయ్యద్ మసియుద్దీన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయమైన ధరలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట తహసిల్దార్, గ్రామ సర్పంచ్, ఏఈఓ, రైతులు, సంఘ సభ్యులు, సీఈఓతో పాటు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# గాంధారి మండలంలో సెక్రటరీలు, సర్పంచ్ తీరుపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

## -వారంలోనే ముగ్గురిపై ఎంపీడీవోకు వినతులు
## - క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ప్రజా సమస్యలు






గాంధారి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)

"పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు" అన్న నానుడి గాంధారి మండలంలో ఆచరణలో కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టి ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, గ్రామ స్థాయిలో సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయి.మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం గత వారం రోజులుగా ఫిర్యాదులతో కిక్కిరిసిపోయింది. కేవలం ఏడు రోజుల వ్యవధిలోనే ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు (సెక్రటరీలు), ఒక సర్పంచ్‌పై రాతపూర్వక ఫిర్యాదులు అందజేశారు . నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత సమస్యలు తగ్గుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోందని గ్రామస్థులు వాపోతున్నారు.వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి మరింత పెరిగింది. నీటి సమస్యను పరిష్కరించేందుకు ట్యాంకర్లు ఏర్పాటు చేయడంలో పాలకవర్గం విఫలమైందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన పంచాయతీ సెక్రటరీలు విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని, దీనివల్ల పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ ఫిర్యాదులపై ఎంపీడీవో రాజేశ్వర్ స్పందిస్తూ, ఇప్పటికే ఇద్దరు సెక్రటరీలు, ఒక తండా సర్పంచ్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. మండల పరిషత్ అధికారి లక్ష్మీనారాయణతో కలిసి క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతున్నామని చెప్పారు."ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు. విచారణ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు.మండలంలో నెలకొన్న సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని గాంధారి మండల ప్రజలు కోరుతున్నారు.



# నీటి సమస్య పరిష్కారానికి బోరు తవ్వకం



సదాశివనగర్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)

ఎండ తీవ్రతకు సదాశివనగర్ మండలం ఉత్నూర్ గ్రామంలో ప్రజలకు నీటి సమస్యగా మారింది అని సర్పంచ్ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్. ఉప సర్పంచ్ గైని రాజయ్య. గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. ను కలవడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ నీటి సమస్యపై స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. తో చర్చించగా ఎమ్మెల్యే స్పందించి ప్రజల అవసరాల కొరకు నీటి సమస్య ఉండకుండా బోరు తవ్వించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో క్రీడా సందడి

## -ఏప్రిల్ 23న 'హనుమాన్ క్రీడా ప్రాంగణం' ప్రారంభోత్సవం
## - భారీ ఏర్పాట్లు



గాంధారి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలో క్రీడాకారుల చిరకాల స్వప్నం సాకారం కానుంది. మండల కేంద్రానికి సమీపంలోని మోకరంపేట్ లో నూతనంగా నిర్మించిన 'హనుమాన్ క్రీడా ప్రాంగణం' ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. గ్రామ ప్రజలు, క్రీడాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.వచ్చే గురువారం (ఏప్రిల్ 23, 2026) ఉదయం 11:05 గంటలకు శుభలగ్నంలో ప్రాంగణాన్ని ప్రారంభించనున్నారు. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం, వైశాఖ మాస శుక్ల పక్ష సప్తమి తిథి సందర్భంగా ఈ కార్యక్రమం జరగనుండటం ప్రత్యేకతగా నిలుస్తోంది.ప్రారంభోత్సవం అనంతరం మధ్యాహ్నం 1:00 గంటలకు అతిథులు, క్రీడాకారులు, గ్రామ ప్రజల కోసం విందు భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గాంధారి క్రికెట్ క్లబ్ ప్రత్యేక సహకారం అందిస్తోంది.ప్రాంగణ ప్రారంభోత్సవానికి సంబంధించి భవాని టెంట్ హౌస్ ‍& డెకరేషన్స్ వారు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. మోకరంపేట్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే పండుగ వాతావరణం నెలకొంది.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా ప్రాంగణం కీలక వేదికగా మారనుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంగణం నుంచి అనేకమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా ప్రముఖులు పాల్గొనే అవకాశం ఉండగా, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# చలివేంద్రంను ప్రారంభించిన మునిసిపల్ చైర్ పర్సన్





కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 18. (ప్రజాజ్యోతి)

"వేసవి తాపం పెరుగుతున్న కొద్దీ, ఎండ తీవ్రతతో బాటసారులు, ప్రయాణికులు తీవ్ర దాహార్తికి లోనవుతున్నారు. వారి దాహాన్ని తీర్చేందుకు, చల్లటి మంచినీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికులు, ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము." "మానవ సేవయే మాధవ సేవగా భావించి, అందరి సహకారంతో ఈ చలివేంద్రము ఎండకాలంలో బాటసారులకు దాహం తీర్చడం ఎంతో పుణ్యకార్యం."ఎండలు మండుతున్న ఈ సమయంలో చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయి. చలివేంద్రం వద్ద మంచినీరు వృథా చేయకుండా, అవసరమైనంత మాత్రమే తీసుకుని, ఇతరులకు కూడా అందుబాటులో ఉంచగలరని కోరడం జరిగినది."చలివేంద్రం ఏర్పాటు అనేది బాటసారుల దాహార్తిని తీర్చే ఒక మంచి ప్రయత్నం. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో మానవత్వం పెంపొందుతుంది." వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడంమరియు బాటసారులు, ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రయాణికులకు ఉపయోగకరం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు అన్వార్,కాళ్ళ గణేష్,వాజీద్,యునుస్,కళ్లెం సత్యం,చిట్టీ బాబు,సిద్దిక్ మరియు శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు భాస్కర్ శర్మ లింబాద్రి సార్ బంధం ప్రవీణ్ మరియు యూత్ కో ఆర్డినేటర్ దేవునూరి శ్రీనివాస్ సందీప్ రమణ మోహన్ రావు రామ కృష్ణ,బంగారుదాస్,ప్రేమ్,నాగరాజు,సూర్య గార్లు పాల్గొనడం జరిగింది.

# ఎల్ఓసి అందజేత

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 18. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల్ ఘనపూర్ (ఎం) గ్రామానికి చెందిన లోయపల్లి లక్ష్మి కుటుంబానికి 2,50,000 ఎల్వోసి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి పట్టణ కేంద్రంలోని తన నివాసంలో అందజేశారు. లోయపల్లి లక్ష్మి గత ఆరు నెలలుగా గుండె నొప్పితో బాధపడుతున్న విషయం కాంగ్రెస్ యూత్ నాయకులు రాజశేఖర్,టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఆపరేషన్ నిమిత్తం కోసం 2,50,000 చెక్ ఎల్ఓసి అందజేశారు. టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో లబ్ధిదారుకు చెక్కు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ యూత్ నాయకులు, రాజశేఖర్, రాహుల్, తదితరులు ఉన్నారు.



# నేడు జిరాక్స్ సెంటర్ లను మూసివేసి ఉంచాలి

## -తహశీల్దార్ బిక్షపతి



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జిరాక్స్ దుకాణాలు నేడు మూసివేసి ఉంచాలని నాగిరెడ్డిపేట్ తహశీల్దార్ బిక్షపతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలకు కొరకు ప్రవేశ పరీక్ష ఉందని దాని వలన అన్ని జిరాక్స్ సెంటర్ లు సాయంత్రం 4గంటల వరకు మూసివేసి ఉంచాలని సూచించారు.

# తండాలను గ్రామపంచాయతీలు మార్చిన ఘనత కేసీఆర్‌దే

## -మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్






**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):**
మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే అని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శనివారం మండలంలోని మెట్లకుంట తండా గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏప్రిల్ 18తేదీన గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు అయ్యాయని,దీంతో సర్పంచులు అయ్యే అవకాశం లభించిందని తెలిపారు.దింతో శనివారం గ్రామ పంచాయతీ ఆవిర్భావ దినోత్సవంను జరుపుకొని,కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో, కేసీఆర్ మారుమూల తండాలను గ్రామపంచాయతీలుగా మార్చారని .ఈ చారిత్రాత్మక నిర్ణయం గిరిజన తండాల అభివృద్ధికి బాటలు వేసిందని,తండాలను అభివృద్ధి చేసుకొనే అవకాశం లభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్,సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షడు గుర్రాల సిద్దయ్య,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,మెట్లకుంట తండా సర్పంచ్ బాల్య నాయక్,గోపాల్ పెట్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు సాయిబాబా,కొర్ర గోవింద్,బిఆర్ఎస్ శ్రేణులు,గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పెట్ గ్రామపంచాయతీకి నూతనంగా మంజూరైనటువంటి మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి శనివారం గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ భూమి పూజ చేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గోపాల్ పెట్ గ్రామపంచాయతీకి మహిళా సమాఖ్య భవనం మంజూరు చేసినందుకుగాను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని, గ్రామా అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పెట్ ఉప సర్పంచ్ గులాం హుస్సేన్,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సుధాకర్,గోపాల్ పెట్ గ్రామా అధ్యక్షుడు సూరేపల్లి రాజు,నాయకులు ఫారుక్ సాబ్,అంతిబాబు,పంచాయతీ కార్యదర్శి రాజు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లవెల్లిలో ఆధ్యాత్మిక వేడుకల జోరు

## -24 నుంచి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు
## - గాంధారిలో ఆహ్వాన పత్రికల పంపిణీ



**గాంధారి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలం నల్లవెల్లి గ్రామంలోని శ్రీ శివ గంగ కేదార్‌నాథ్ విశ్వేశ్వర ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్న వేడుకలకు సంబంధించి ఆహ్వాన పత్రికలను శనివారం గాంధారి మండలంలో పంపిణీ చేశారు.ఆలయ పీఠాధిపతి శ్రీ శివ గంగ సంతోష్ మహారాజ్ ఆశీస్సులతో, వారి పర్యవేక్షణలో ప్రతిష్ఠా కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ మహాగణపతి, కేదారేశ్వర స్వామి, పార్వతి దేవి, అన్నపూర్ణ దేవి, కాలభైరవ స్వామి, నందీశ్వరుడు, కూర్మ నారాయణ విగ్రహాల ప్రతిష్ఠాపన చేపట్టనున్నారు. శుభ ముహూర్తంలో యంత్ర స్థిర ప్రతిష్ఠ కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.గాంధారిలో నిర్వహించిన ఆహ్వాన పత్రికల పంపిణీ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శంకర్ నాయక్, లోంక తండా సర్పంచ్ సురేందర్, గుజ్జుల్ తండా సర్పంచ్ రవీందర్, నేరల్ తండా మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, విష్ణు, రఘు, జగన్ తదితరులు పాల్గొన్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# తోచిన సహాయం చేయండి--ప్రాణ దాతలుగా నిలవండి

## -దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న సునీత



**సదాశివనగర్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన సునీత అనారోగ్యంతో బాధపడుతుంది మీ వంతుగా 01 రూపాయి నుండి మొదలుకొని వీలైనంత సహాయం అందించి ఒక ఆడపడుచు ప్రాణాన్ని కాపాడదామని సర్పంచ్ వంకాయల శిరీష-రవి కోరుచున్నారు. చాలా రోజుల నుండి అనారోగ్య సమస్యగా ఉండడం మెరుగైన వైద్యం చేయించుకుందామంటే డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో అనారోగ్యంతో బాధపడుతుంది మండల కేంద్ర ప్రజలే కాకుండా జిల్లా రాష్ట్ర ప్రజలు స్పందించి తోచిన సహాయం అందించి సునీత కు మెరుగైన వైద్యం అదే విధంగా సహాయ పడదామని వారి కుటుంబ సభ్యుల ఫోన్ పే నెంబర్ 9640262682 గల నంబర్ కు సేవా దాతలు ముందుకొచ్చి తోచిన రూపాయలు సేవ చేయాలని కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాజకీయ వివాదాలను కుల సంఘాలకు ముడిపెట్టొద్దు

## - దళిత యువ నాయకుడు దేవోల్లా రాములు

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 18. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామంలో ఇటీవల జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పడిన వివాదంపై దళిత యువ నాయకుడు దేవోల్లా రాములు స్పందించారు.కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్ గ్రామంలో అన్ని వర్గాలతో సమానంగా మెలుగుతూ, దళితులను ప్రోత్సహిస్తూ సేవ చేస్తున్న వ్యక్తి ఆయన అందరివాడు అని పేర్కొన్నారు. హనుమాన్ టెంపుల్ చైర్మన్‌గా ఉన్న రమేష్ గౌడ్ కులవివక్ష లేకుండా అందరినీ సమానంగా భాగస్వామ్యం చేయిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు.

అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో రమేష్ గౌడ్ చేసిన ప్రసంగాన్ని వక్రీకరించి, దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు చేయడం రాజకీయ కక్షతో చేసిన చర్య అని రాములు ఖండించారు. “బోధించు, సమీకరించు, పోరాడు” అనే అంబేద్కర్ నినాదాన్ని ప్రస్తావిస్తూ, బహుజన వర్గాల అభ్యున్నతికి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారని స్పష్టం చేశారు.

రాజకీయ విభేదాలను కుల సంఘాలకు ముడిపెట్టి గ్రామంలో ఉద్రిక్తతలు సృష్టించడం సరికాదని, ఇలాంటి చర్యలు తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రమేష్ గౌడ్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించడం అనుచితమని, అలా జరిగితే గ్రామస్తులంతా కలిసి చర్చ ద్వారా సమస్యను పరిష్కరిస్తామని హెచ్చరించారు.తప్పుడు ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదులు చేసే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఆపాలని ఆయన కోరారు.

అలాగే గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు కొంతమంది వార్డు సభ్యులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించకుండా, తమకే కీర్తి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.గ్రామంలో గత పాలనలో జరిగిన అవినీతి అంశాలను బయటపెడితే కొందరు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు. దళితులను రాజకీయంగా ఉపయోగించుకోవడం మానుకోవాలని, సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నాలు ఆపాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ దళిత నాయకులు యువ విష్ణు, బైండ్ల రామస్వామి, బట్ట లక్ష్మీ నర్సు( లడ్డు), బట్టింకి భూమయ్య, బట్ట బాల నర్సు, బట్టింకి రాజారాం, బట్ట నరేష్, అంబల్ల నాగరాజు, ఎర్రోళ్ల నరసింహులు, కొనోళ్ల గోపాల్, బట్ట ప్రశాంత్, డి. లక్ష్మణ్, మేకల భూమవ్వ, సంటోల్ల రాజమణి, కొంగల లక్ష్మి, సంటోల్ల లక్ష్మి , సంటోల్ల సిద్ధవ్వ పాల్వంచ మండల ఇతర గ్రామాల దళిత సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకులు గ్రామ యువత పాల్గొన్నారు.



# ఎమ్మార్వో సన్మానించిన డొంకల్ సర్పంచ్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 18**
ఇందల్వాయి మండలంలోని డోన్కల్ గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో జి బాలయ్యను సన్మానించిన డొంకల్ సర్పంచ్ రోహిత్ గౌడ్ ఆయనను సన్మానించారు అనంతరం ఆయనకు కృతజ్ఞతలు తెలిపి ఊరు సమస్యలు ఆయనకు తెలియజేశారు అనంతరం ఎమ్మార్వో స్పందించి ఎలాంటి సమస్యలైనా నీకు సహకరిస్తారని ఎమ్మార్వో బాలయ్య అన్నారు ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



# సెక్రటరీని ముట్టడించిన ఉద్యమకారులు

**బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి**

బాన్సువాడ మలిదశ ఉద్యమకారులు సెక్రెటరీ ప్రిన్సిపాల్ కి తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే పోలీసులు ఉద్యమకారులని అక్రమంగా అరెస్టు చేసి సెక్రెటరీ నుంచి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ తరలించడం సిగ్గుచేటు అన్నారు ఉద్యమకారులు ఏదైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చారు ఆ హామీలను 28 నెలలైనా ఇప్పటి వరకు అమలు చేయకపోవడంతో మలిదశ ఉద్యమకారులు పోటెత్తి వాళ్ల మనోభాదులను వివరించడానికి వెళ్లడం జరిగింది దీనిని ఆసరాగా చేసుకున్న పోలీసులు మలిదశ ఉద్యమకారుల్ని కుక్కల లాగా ఈడ్చుకుంటూ పోలీసు వాహనాల్లో సెక్రెటరీ ఆఫీసు నుంచి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఇక్కడ పోలీస్ స్టేషన్లో ఎంతమంది పోలీసులను ఒక గ్లాసు నీళ్లు ఇవ్వమన్నా దొరకాని పరిస్థితి దాపురించిందనీ. ఇదేనా మనం సాధించుకున్న బంగారు తెలంగాణ ఇదేనా ఉద్యమకారులకు ఇచ్చే ఇందిరమ్మ ప్రజా పాలన అంటూ ఉద్యమకారులు పోలీస్ స్టేషన్ పోలీసులను గెరవ్ చేయడం జరిగింది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇచ్చిన మా హామీలను గుర్తించి జూన్ రెండవ తారీఖు వరకు ప్రకటన చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని




చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్తా మండల అధ్యక్షులు గంజి చందు, కామారెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ దండు విజయ్ కుమార్, ఎద్దుబల్లి కృష్ణ, కాల్వ శ్యామ్, భాస్కర్ గౌడ్, గంగారం, బిచ్కుంద గంగారం, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు ఆదర్శ పాఠశాల పరీక్ష

**-6 వ తరగతి పరీక్ష ఉదయం 10 నుండి 12 గంటల వరకు**

**-7 వ తరగతి నుండి 10 వ తరగతి పరీక్ష మధ్యాహ్నం 2 నుండి 4 వరకు**

**-హాల్ టికెట్ లో సూచనలు పాటిస్తూ పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపల్ సూచన**

**సదాశివనగర్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడే ఆదర్శ పాఠశాలల పరీక్ష నేడు అనగా ఏప్రిల్-19-2026 ఆదివారం నిర్వహించబడే పరీక్ష సదాశివనగర్ ఆదర్శ పాఠశాలలో ఛా మరియు దీ సెంటర్ కు అలాటైనా విద్యార్థులు హాల్ టికెట్ లో ఉన్న సూచనలు పాటిస్తూ పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సదాశివనగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు.

# జనాబా గణన విధుల్లో నిర్లక్ష్యం వద్దు- తహసీల్దార్ రేణుక చౌహాన్

## గాంధారిలో ఉపాధ్యాయులకు జనాభా గణన శిక్షణ ప్రారంభం

**గాంధారి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)**

వచ్చే ఏడాది మే నెలలో చేపట్టనున్న జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గాంధారి తహసీల్దార్ రేణుక చౌహాన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లుగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మే 11, 2027 నుండి జూన్ 9 వరకు ఇంటింటికీ తిరిగి జనాభా గణన వివరాలు సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులను ఈ బాధ్యతల కోసం నియమించినట్లు పేర్కొన్నారు. జనాభా గణనలో ఖచ్చితత్వం అత్యంత కీలకమని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ విధానంలో డేటా నమోదు చేయడం పై శిక్షణ ఇవ్వబడినట్లు తెలిపారు. కేటాయించిన గడువులో పనులను పూర్తి చేయడం కోసం సమయపాలన పాటించాలని ఆదేశించారు. "దేశ అభివృద్ధి



ప్రణాళికలకు జనాభా గణన పునాది వంటిది. క్షేత్రస్థాయిలో ప్రజల నుండి సేకరించే సమాచారం ఖచ్చితంగా ఉండాలి. ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదు," అని తహసీల్దార్ రేణుక చౌహాన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, శిక్షకులు, గణన విధులకు ఎంపికైన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీమా చెక్ అందజేత




**సదాశివనగర్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామ మాజీ సర్పంచ్ జూకంటి సంగారెడ్డి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో 12 లక్షల రూపాయల బీమా చెక్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మర్కల్ గ్రామానికి చెందిన జూకంటి సంగారెడ్డి. మరణించగా వారి భార్య నాగలక్ష్మి కి చెక్కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిజిఎం సురేష్. బియ్యం శ్రీనివాస్. కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ తిరుపతి చౌహాన్. హాజరై సదాశివ నగర్ మండల ఎస్సై పుష్ప రాజ్. చేతుల మీదుగా అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ ప్రమాదాలు అనుకోకుండా జరుగుతాయని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ పై అవగాహన కలిగి ఉండి ఇన్సూరెన్స్ తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి. ఉప సర్పంచ్ గుర్రపు లింగం. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా ఉపయోగిస్తున్న భూమిపై వివాదం గ్రామస్తుల ఆందోళన



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 18**

ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం గ్రామంలో ఇటీవల భూ వివాదం కారణంగా ఉద్రిక్తత నెలకొంది సర్వే నంబర్లు 207.208.209. ఆరు ఎకరాల6. 20 గుంటల అసైన్మెంట్ భూమిని కొందరు పెత్తందారులు అసైన్మెంట్ భూమిని పట్టా చేసుకొని గ్రామస్తులతోని వాగు వాదానికి దిగుతున్నారు ఈ సంబంధిత భూమి 30 40 సంవత్సరాలుగా గ్రామస్తులు సమూహికంగా వినియోగిస్తున్నారు పాడి గేదల కోసం మంద పెట్టడం కుంటలో చేపలు పెంచడం ఖాళీ ప్రదేశంలో వడ్లు పోసుకోవడం వంటి పనులను ఈ భూమిలో నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ఇటీవల కొందరు పట్టేదారులమని బొండ్ల చిన్నన్న. పరిమళ నడిపిన. ముత్యం సీతారాం. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఈ భూమి మా సొంతమని పేర్కొంటూ గ్రామస్తులను అడ్డగిస్తున్నారు అని గ్రామస్తులు వాపోయారు ఈ విషయంపై అధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ను



గ్రామస్తులు కోరడమైనది. కబ్జా చేసుకునిచేసుకుని ఊరు మీద బర్రెలకు గాని వడ్లు పోసుకోవడం గాని స్థలం లేకుండా చేస్తున్నారు వీరిపై కఠిన చర్యలు తీసుకుని ఇచ్చిన పట్టాలు రద్దు చేయాలని గ్రామస్తులు కోరడమైనది ఎమ్మార్వ స్పందించి నాతో సాధ్యమైనంత మట్టుకు సహకరిస్తానని ఎమ్మార్వో చెప్పడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ విడిసి గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి)ఏప్రిల్ 18**

ఇందల్వాయి మండలంలోని డొంకల్ గ్రామాలో ఎంపీడీవో అనంతరావు ఆధ్వర్యంలో గురువారం కొనుగోలు కేంద్రాలను ఐకెపి మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది, ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వారి ధాన్యాన్ని ఏ గ్రేడ్ 2389 బి గ్రేడ్2369 ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధరకే విక్రయించుకోవాలని సూచించారు, దళారుల మాటలు నమ్మి అసలుకే మోసపోవద్దని హెచ్చరించారు, రాష్ట్ర ప్రభుత్వం రైతులని రాజులుగా చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని అందుకు అనుగుణంగానే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రతి గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తుందని డొంకల్ సర్పంచ్ రోహిత్ గౌడ్ , ఉప సర్పంచ్ సుజాత వెల్లడించారు, ఈ మేరకు గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో తో కలిసి శనివారం ప్రారంభించారు, మహిళా సంఘ డ్వాక్రా అధ్యక్షురాలు అజిత గంగాధర్ తిరుపతి సాయి రెడ్డి వి డి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

